మూడు వారాల కథ

# బావ తమరు భామ ఎవరు?

-రాధ

మూడవ వారం...

మరో వారం రోజులకి మళ్ళీ ఫోన్ వచ్చింది భారతి ఇంటికి.

''మీరు ఈ మధ్య మళ్ళీ పాటలు పాడినట్టు లేదు...'' అని అడిగాడు భరత్ అన్న అభిమాని.

''లేదండీ... రేడియో శ్రోతలకి లలిత సంగీతం మీద మోజు తగ్గినట్టుంది ఈ మధ్య పాడమని అడగటం లేదు ఆకాశవాణి మరి ...''



## జరిగిన కథ

పార్వతమ్మకు జ్యోతి, శృతి ఇద్దరు కూతుళ్ళు. జ్యోతి కాలేజీలో చదువుతుంటుంది. ఆమెను తన అన్నయ్య కొడుకు రవికిచ్చి పెళ్ళి చేయాలని పార్వతమ్మ ఆలోచన. లైఫ్‌ని ఎంజాయ్ చేయటం తెలియని ముద్దమందారాల లాంటి రవి అంటే నాకు అసహ్యం అంటుంది జ్యోతి. కానీ రవికి కాఫీ ఇస్తున్నప్పుడు అతణ్ణి చూసి ఆమె ఎదలయల్లో ఏదో శృతి మొదలవుతుంటుంది. ఆకాశవాణిలో భ్రమరి పాడిన పాటకి మరునాటి రోజున ఒక అభిమాని నుంచి ఫోన్ వస్తుంది. ఆ ఫోన్ చేసిన వ్యక్తి నిన్ను లవ్ చేస్తున్నానంటూ భారతి స్నేహితురాలిని ఆట పట్టిస్తుంది.



## గెటప్పూ, సెటప్పూ మార్చేస్తున్నా

**అం**టున్నాడు గోవిందా. ఆ మధ్య ఎవరో అసహ్యంగా ఎవరు చక్కగా డ్రెస్ చేసుకుంటారూ అని సర్వే చేస్తే, బాలీవుడ్‌లోనే ఇద్దరు తేలార్ట. ఒకటి సంగీత దర్శకుడు బప్పీలహరి. రెండు గోవిందా! కాస్త డీసెంటుగా ఉంటే బెటరని గోవిందాయే అనుకున్నాడో? లేక రాణీముఖర్జీ చెప్పిందో? ఇకపై పసుపురంగు పాంటూ, ఆకుపచ్చ చొక్కా, తెల్ల బూట్లూ వదిలేసి యమ డీసెంట్‌గా వుండే డ్రస్‌ని ఎంచుకునే ప్రయత్నంలో ఉన్నాడు గోవిందా! తాజాగా నిర్మాణమవుతున్న 'హడ్ కర్ది ఆప్నే' కోసం గెటప్పు మార్చేస్తున్నాడు. అయినా గోవిందా ఏంటీ? డీసెంటుగా డ్రస్ వేసుకోవడం ఏమిటి? రాణీ చెప్పిందా? తీరా డ్రెస్‌ని మార్చినట్టు రాణీనీ మార్చేయడు కదా చీచీ (గోవిందా) అని ఒహటే గుసగుసలు. కానీ చిత్రం ఏమిటంటే, రాణీతో షూటింగ్‌కి యమ టైమ్లీగా ఎటెండై పోతున్నాడు గోవిందా!

"**అ**యామ్ సారీ టూ హియర్ దట్..."

"మీకు తెలుసుగా నేటి యువతరానికి టి.విలో వచ్చే టాప్ ఆఫ్ ది పాప్స్ మీద మోజే కాని మన శాస్త్రీయ సంగీతమన్నా, లలిత సంగీతమన్నా అంత అభిమానం లేదు... ఏదో మీలాంటి ఏ ఒక్కరికో తప్పించి..." తెలివిగా మాట్లాడ్తోంది భారతి భ్రమరి తరపున.

"దిగజారిపోతున్న నేటి సాంఘిక పరిస్థితికి జాలిపడాలో, బాధపడాలో కూడా అర్థం కావడం లేదు... ఏదేమైనా మీలాంటి మధుర గాయని మాత్రం ఆ దివ్య కళని త్యజించకూడదు... అభిమానులు లేరని నిరుత్సాహం చెందకూడదు... మీ పాటలంటే చెవికోసుకునే వాళ్ళు చాలా మంది ఉంటారని నా నమ్మకం... పోతే నాలా ఏ ఒక్కరో ఇద్దరో ధైర్యం చేసి ఫోన్ చేసి మీకు ఆ మాట చెప్పగలరేమో, అంతే..." అన్నాడు భరత్ బోల్డంత ప్రోత్సాహం ఇస్తూ.

"థాంక్స్... తప్పకుండా మా ప్రయత్నం మేం చేస్తాం..."

క్షణకాలం మౌనం కూచిపూడి నాట్యమాడింది ఫోన్‌లో మాట్లాడుకుంటున్న ఆ ఇద్దరు వ్యక్తుల మధ్య.

"క్రిందటిసారి ఫోన్‌లో ఒకటి అడిగాను... ఏం నిర్ణయించుకున్నారు దాని గురించి."

"పొడుపు కథల్లాంటి ప్రశ్నలకి జవాబులు ఇవ్వటం కష్టమండీ..." ఫక్కున నవ్వింది భారతి.

"అప్పుడే మర్చిపోయారన్నమాట..."

భరత్ కంఠంలో ఏదో చెప్పలేని అనుమానం లాంటిది కదలాడింది.

ఆ గాయని గొంతుకలో మళ్ళీ ఏదో మార్పు వచ్చినట్టు అనిపించడంతో "చిన్న హిట్ ఇవ్వండి గుర్తుకు తెచ్చుకోటానికి ప్రయత్నిస్తాను..." అంది భారతి అసలు విషయం అర్థంగాక తికమకపడ్తూ.

"మిమ్మల్ని ఒక్కసారి కలుసుకోటానికి వీలవుతుందా అని అడిగాను.. మీరేమో ఆలోచించి చెప్తానన్నారు..."

"ఓ అదా..." ఇప్పుడు గుర్తుకు వచ్చింది భారతికి కొన్ని రోజుల క్రితం ఫోన్‌లో జ్యోతి మాట్లాడ్తున్నప్పుడు తను సూచించిన విషయం.

"మళ్ళీ నేను ఫోన్ చేస్తానంటే... ఊ అని కూడా అన్నారు మరి..."

"అవుననుకోండి... అయినా మనం కలుసుకుని సాధించేది ఏముంటుంది..." ఆతృతగా ఎదురు చూసింది అతడి సమాధానం కోసం.

"ఓ మంచి కళాకారిణిని కలుసుకున్నాను అన్న ఆత్మతృప్తి నాకు... ఓ మంచి అభిమానిని చూశాను అన్న ఆనందం మీకు తప్పకుండా ఉంటుంది... తృప్తి వలన కలిగే ఆనందం... ఆనందం వలన మిగిలే సంతృప్తి కంటే మించింది ఈ ప్రపంచంలో ఏముంటుంది చెప్పండి"

ఊ ఫర్వాలేదు తెలివిగానే మాట్లాడుతున్నాడు అనుకుంటూ క్షణ కాలం దీక్షగా ఆలోచించింది భారతి.

"రేపటి వరకూ గడువు ఇవ్వండి... ఏ విషయం కన్‌ఫర్మ్ చేస్తాను...." ఎందుకో భారతికి అతడ్ని చూడాలనిపించింది కాని ఊ అనేస్తే లోకువ చేస్తాడేమోనని పాకాన్ని కాస్త ముదరనివ్వటానికే నిశ్చయించుకుంది ఆ భామిని.

భరత్ ఫోన్ పెట్టీపెట్టగానే మళ్ళీ ఫోన్ ఆన్ చేసి జ్యోతికి రింగ్ చేసింది భారతి.

"పెద్ద గొడవ వచ్చి పడిందే బాబూ... ఆ అభిమాని మళ్ళీ ఫోన్ చేశాడు ఆ భ్రమరిని చూడాలని మారాం చేస్తున్నాడు" అంది భారతి పరిహాసంగా.

"అసలే ఈ పెళ్ళి గొడవలతో ఏం చేయాలో తోచక తల పగిలి ఛస్తున్నాను. ఏదో ఒకటి నువ్వే తేల్చేసి ఆ పీడ విరగడించుకో... ఆ గొడవల్లోకి నన్ను మాత్రం లాగి ఇరికించబోకు నీకు పుణ్యం ఉంటుంది కాని..." అతి మెల్లగా తల్లికి వినిపించనంత రహస్యంగా స్నేహితురాలిని బ్రతిమలాడింది జ్యోతి.

"వర్రీ అవ్వకే తల్లీ... చెప్పానుగా నీకోసం ఎన్ని అవతారాలైనా ఎత్తుతానని... ఏదో అసలు భ్రమరివి నీవని బాగుండదని తెలియపరుస్తున్నానంతే.. ఆ అభిమానిని నాకు వదిలేసి నువ్వు నిశ్చింతగా ఉండు అన్నీ నేను చూసుకుంటాను... బైదివే బెస్ట్ ఆఫ్ లక్ విత్ యువర్ బావగారితో పెళ్ళి ప్రపోజల్..."

గాఢంగా నిట్టూర్చింది జ్యోతి ఏం సమాధానం చెప్పాలో పాలుపోక.

ఫోన్‌లో ఆ భామినుల చర్చల మూలంగా భారతి తరువాతి పథకానికి తుది రూపాలు దిద్దుకున్నాయి ఆఖరికి ఆ రోజు.

ooo

అది బిర్లా మందిరం. ఓ ఆదివారం సాయంత్రం... సూర్యుడు పగలంతా తెగకాలి అలసి కునుకుతున్నాడు నిప్పులా ఎర్రబడ్డ ముఖాన్ని పడమటి దిక్కున దాచుకుంటూ!

పసుపుపచ్చ, లేత గులాబీ, నేరేడుపండు రంగులు మిళితమై మనోహరంగా ఉన్న మోడరన్ డిజైన్ పట్టు చూఁడీదార్ బట్టలు ధరించి ముస్తాబై నల్లని కురుల్ని గులాబీ రంగు హెయిర్ బ్యాండ్‌తో గుట్టుగా బిగించి నేరేడుపండు రంగు హైహీల్స్ జోళ్ళు వేసుకుని గుర్తు పట్టడానికి ఇచ్చిన సూచన లన్నీ పాటిస్తూ దిగింది భారతి కారు దిగి కొండ ఎక్కుతూ. ముఖానికి ముచ్చటైన మోడరన్ మేకప్ అపురూపంగా దిద్దుకోవటం వలన ఆ నీరెండపడి చాలా అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తోంది ఆ భామ. తను కూడా ఫోన్‌లో భ్రమరి ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం నల్లని రేమండ్స్ పంట్లాం వేసుకుని గ్రేకలర్ ఏరో షర్ట్ టక్ చేసుకుని వచ్చాడు భరత్ అనే ఆ అభిమాన శ్రోత పల్లకిలో కూర్చున్న పెళ్ళి కొడుకులా.

అనుకున్న చోట ఒకరికొకరు ఎదురయ్యారు.

భారతి గుండెలు గుభేలుమన్నాయి.

"మీరేనా భరత్ అంటే..." ఆశ్చర్యంగా ఎగాదిగా చూస్తూ ముందుతనే పలకరించింది భారతి.

"అయితే మీరు భ్రమరి గారన్న మాట... నమస్తే" అమె ముస్తాబుని ముచ్చటగా తిలకిస్తూ వినయంగా సమాధానం చెప్పాడు అతడు-'మీరు ఎంత బాగా పాడ్తారో అంతకంటే రెట్టింపు అందంగా ఉంటారు సుమా' అని మనసులోనే మురిసిపోతూ.

''యా.. యా... నమస్తే'' అంది భారతి అన్యమనస్కంగా, ఇంకేదో ఆలోచిస్తూ.

''మిమ్మల్ని ఇలా కలుసుకునే అవకాశం ఇచ్చినందుకు మెనీ మెనీ థాంక్స్...''

''దట్సాల్ రైట్... చూడండి మీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడాలి ఎక్కడైనా కూర్చుందామా... ప్లీజ్''

ఎందుకో భారతి నగుమోము మల్టీకలర్ టెలివిజన్ స్క్రీన్‌లా తయారయ్యింది. ఆమె కలవర పాటుకి కారణం ఏమిటో తెలియక తను కంగారుపడిపోతూ

''తప్పకుండా'' అంటూ కాస్త నిర్మానుష్యంగా ఉన్న చోటుకి దారితీశాడు. గోడకి ఆనుకుని నిలబడుతూ ప్రక్కనే ఉన్న రాతిబల్లమీద ఆసనం చూపించాడు ఆమెకి.

''మీ అసలు పేరు రవి కదూ...'' పైనుండి పిడుగు పడ్డట్లు అయ్యింది ఆ మగధీరుడికి.

'ఆ' అనాలో 'అ ఆ' అనాలో తోచక తికమక పడుతోన్న ఆ అభిమానికి మరో ఉఱుములాంటి ప్రశ్న వినిపించింది భారతి నోటి నుండి.

''జ్యోతికి మీరు... బావ కదూ...''

'ఓ మైగాడ్' ఆ మగవాడి మనసులో ఆందోళన, డోలు సన్నాయి వాయించింది.

''మీకెలా తెలుసు ఆ విషయాలన్నీ...''

దాపరికానికి దాగుడు మూతలకి చోటులేదని తెలిపోయాక ఏ దొంగకైనా కాస్త ధైర్యం తెగింపు వస్తుం దేమో?

''ఎలా అంటే... జ్యోతి, నేను క్లాస్‌మేట్స్‌మి, ప్రాణ స్నేహితులం కనుక... అక్కడ మీరున్న ఫోటోలు కొన్ని చూశాను కనుక...''

సరళమైన తన గొంతుకలోంచి గరళాన్ని క్రక్కింది భ్రమరి అనే పేరుతో వచ్చిన భారతి.

''నేను ఎవరినైనా ఇక్కడికి మాత్రం మీ అభిమానిగానే వచ్చాను...''

''అదే నాకు అర్థం కావటంలేదు... అంత అభిమాని అయితే పేరు మార్చుకుని దొంగలా నటించాల్సిన అవస్థ మీకు ఎందుకు వచ్చిందా అని...'' మరోసారి కటువుగా ధ్వనించింది ఆమె కంఠం.

''నిజం చెప్పమంటారా...'' ఆమె ముఖంలోకి చూస్తూ దీనంగా అన్నాడు.

ఆమె కూడా మరింత సూటిగా అతడి కళ్ళల్లోకి చూస్తూ – ''ఇప్పటికైనా నిజం చెప్తే కాస్త మర్యాదగా ఉంటుందేమో..'' వెటకరించింది భారతి క్షణకాలం నేల చూపులు, దిక్కులు చూస్తూ.

''మీ స్నేహితురాలు జ్యోతికి భయపడి...'' ఆఖరికి విన్నవించుకున్నాడు ఆ అభిమాని.

## బోరుకొట్టడం లేదు!

**హా**స్యనటిగా ముద్రపడటం వల్ల, వైరైటీ ఉండే రోల్స్‌ని పోషించే అవకాశం తప్పిపోయినట్టు నేనెప్పుడూ అనుకోలేదు. అయినా అదీ ఒక రకం గుర్తింపేగా? అంతమాత్రాన వేరే పాత్రలు వేయననీ కాదు. వేయలేననీ కాదు. ఇంతవరకూ ఎన్నో విభిన్న పాత్రలని చేశాను. దాదాపు ఇరవై ఏళ్ళపాటు అయాయకపు పాత్రలని పోషించాను. ప్రేక్షకులూ, నేనూ – ఎవ్వరం బోరు ఫీలవ్వడం లేదు. నిజంగా అలా బోరు ఫీలయ్యుంటే – ఇన్నేళ్ళు నేను ఈ ఫీల్డులో ఉండగలిగేదాన్నా? చేసిన ప్రతీ పాత్రా – అది అమాయకందైనా ప్రతీ దాంట్లోనూ వెరైటీ వుంది. అందువల్ల నేను ఎంతో సంతోషంగానే ఫీలవుతున్నా. ఇక బాధపడాల్సిన సంగతేంటి? అంటోంది శ్రీలక్ష్మి.



ఎంత ఆపుకుందామన్నా నవ్వు ఆగలేదు భారతికి ''జోక్ చేస్తున్నారా?''

''అబ్బే ... లేదండి నిజం చెప్తున్నాను... మీకు తెలుసో తెలీదో కాని మా పెద్ద వాళ్ళు మా ఇద్దరికీ చిన్నప్పుడే పెళ్ళి కుదిర్చేశారు... జ్యోతికి నేనంటే ఇష్టమో కాదో నాకు తెలీదు కాని ఆమె అంటే నాకు అయిష్టత మాత్రం లేదు... జ్యోతి కూడా మీలాగే చక్కగా పాడ్తుందని నాకు తెలుసుకాని ఆ గాత్రానికి మాత్రం శ్రద్ధ చూపి శుద్ధి చేయలేకపోయింది... ఆ మాటే జ్యోతికి చెప్పే ధైర్యం నాకు లేకపోయింది... నన్ను పిరికివాడ్ని అన్నా, తెగింపు లేనివాడ్ని అన్నా నేను బాధపడను కాని... మరొకరికి మనసు నొప్పించే పని ఏదీ మాత్రం నేను చేయలేను... దటీజ్ మై వీక్‌నెస్... అందుకే మీ అభిమానిగా నా అసలు పేరుతో మీ ముందుకి రాలేకపోయాను... మిమ్మల్ని మోసగించాలి, ఆట పట్టించాలి అన్న ఉద్దేశం కాని, ఆలోచన కాని నాకు ఎప్పుడూ కలగలేదు. ప్లీజ్ డోంట్ టేక్ మి రాంగ్ ... మిమ్మల్ని కలుసుకుంటానన్నది ఏదో మీ ముందు నిలబడి ప్రేమ గీతాలు వల్లించటానికి మాత్రం కాదు... అంత మధురాతి మధురంగా పాడే మీరు ఎలా వుంటారో చూడాలన్న ఆకాంక్షతో మాత్రమే... మీకు ఏ విధంగానైనా ఇబ్బంది కలిగించి వుంటే అయామ్ వెరీవెరీ సారీ...''

హృదయ విదారకమైన ఓ సినిమా సీన్ సృష్టించాడు భరత్ అన్న పెన్ నేమ్ ధరించిన అభిమాని రవి ఓ చిన్న ఉపన్యాసం లాంటిది ఇస్తూ.

కొన్ని క్షణాల మౌనం ఆ ఇరువురి మధ్య చెమ్మచెక్క లాడింది. ఆ తరువాత భారతి ముఖాన విరిసిన ఓ ముద్దబంతి లాంటి నవ్వు వెలిసింది.

''అయ్యో... మీరు ఎంత అమాయకులండీ రవీ... నాకే మీలాంటి బావ వుంటేనా వాటేసి కట్టేసుకుందును... సారీ సారీ... ఏమిటీపిల్ల మరీ ఇంత చొరవగా మాట్లాడేస్తుంది అనుకుంటున్నారు కదూ.. మీరు ఏమనుకున్నా సరే నన్ను మాత్రం ముందు మాట్లాడనివ్వండి. రియల్లీ అయామ్ వెరీవెరీ హేపీ టుడే... అసలు నిజం తెలిస్తే మీరు తట్టుకోగలరో లేదో అన్న భయంగా ఉంది నాకు...''

మాధురి దీక్షిత్‌లా ఓ ముద్దైన ఫోజ్ ఇచ్చి మాట్లాడ్తోంది భారతి.

''మీరు అభిమానించే ఆ మధుర గాయకురాలు నేను కాదండి బాబూ...''

''ఏమిటి మీరంటోంది.''

అంతా అయోమయంగా అనిపించింది రవికి.

''మీ అభిమానానికి, కావాలనుకుంటే మీ ప్రేమానురాగాలకి అన్నింటికీ అర్హురాలైన ఆ మహా వ్యక్తి ఎవరో కాదండీ... బావ మీరైతే భామ ఆమె... మీ ముద్దుల మరదలు జ్యోతి అండీ బాబూ...'' అంది భారతి ముచ్చటగా తిప్పుకుంటూ.


'వాట్...'' నివ్వెర పోయాడు రవి.

''ప్రామిస్... జ్యోతిని నేనే బలవంతం చేసి పాటల పోటీకి పంపించాను. మీ అందరికీ భయపడినా నా సపోర్ట్‌తో భ్రమరి అన్న పెన్ నేమ్‌తో పోటీలో పాల్గొన్నది. బహుమతి దక్కించుకోవడమే కాకుండా ఆకాశవాణిలో పాటలు పాడే అవకాశం కూడా చిక్కించుకుంది.. హు నోస్ రేపో మాపో సినిమాల్లో కూడా పాడ్తుందేమో... ఈ విషయాలేవీ వాళ్ళ ఇంట్లో వాళ్ళకి కూడా తెలీదు... గుర్తుంచుకోండి ఆ విషయం...''

''నిజమా...''

''నూటికి నూరుపాళ్ళ నిజమండి బాబూ...'' మాటలు కరువయ్యాయి రవికి.

అతని అవస్థని అవకాశంగా తీసుకుని మాటలు




పొడిగించింది భారతి.

''నిజంగా మీరు చాలా అదృష్టవంతులండీ బావగారూ... జ్యోతిలాంటి మేనత్త కూతురు మీకు దొరకటం... ఆ మరదలు పిల్లే మీకు అర్ధాంగి కాబోటం... అంతా ఓ సినిమాలో మధుర ఘట్టంలా భలే కుదిరిందనుకోండి'' ముసిముసి నవ్వులు నవ్వుతూ–

'మీరంతా ఏమంటే అనండి నాకు మాత్రం చాలా అసూయగా ఉంది సుమా... యాక్చ్యువల్‌గా మిమ్మల్ని నేనే కొట్టేద్దామనుకున్నాను' అన్న మాటల్ని పైకి రానివ్వకుండా గుటకలు వేసి దిగమ్రింగేసింది భారతి.

''అలాగే తప్పకుండా...''

చేయి ముందుకు చాపాడు రవి వాగ్దాన పూర్వకంగా. క్షణకాలం తటపటాయించి ఆఖరికి ఆ చేతిని అందుకుని షేక్ చేస్తూ 'బై బై' చెప్పింది భారతి ఆ స్పర్శలో ఏదో తెలియని తృప్తిని స్వీకరించి చిన్నగా నిట్టూర్పు విడుస్తూ.

OOO

ఉన్నట్టుండి ఇంటికి వచ్చిన మేనల్లుడ్ని చూసి హడావిడి చేసింది పార్వతమ్మ.

''ఏమిటి బాబూ ఇలా వచ్చావు...'' అని అడిగింది కూర్చోబెట్టి కాఫీ ఇస్తూ.

''ఏమీ లేదు అత్తా నీకేమీ అభ్యంతరం లేకపోతే ఒక్కసారి జ్యోతితో మాట్లాడాలి...'' అన్నాడు మొహమాటపడ్తూ.

పార్వతమ్మ ముఖం విప్పారింది.

''దానిదేముందయ్యా.... అమ్మా జ్యోతీ....'' అంటూ గట్టిగా పిలిచి– ''జ్యోతిపైన మేడమీద ఉన్నట్టుంది...'' అంటూ ఆరాటపడింది ఆవిడ.

''నేనే పైకి వెళ్తానులే అత్తా...'' అంటూ మేనత్త సమాధానంకి ఎదురు చూడకుండా మేడమెట్లు ఎక్కాడు రవి.

తలుపుతట్టి లోపలకు వెళ్తూ – ''సారీ ఫర్ ది డిస్టర్బెన్స్...'' అన్నాడు రవి.

ఉలిక్కి పడింది మగకంఠం విని.

''నువ్వా రవీ...'' కంగారు పడి మంచం మీద నుండి లేచి నిలబడి వంపులు తేరిన వంటి మీది ఉడుపులు సర్దుకుంది.

''కాస్సేపు నీతో మాట్లాడాలి'' అన్నాడు రవి సౌమ్యంగా.

''నాతోనా...''

''నీకేమైనా అభ్యంతరమా...''

ఎందుకో ఎప్పుడూ చూడనట్లు జ్యోతిని అదే పనిగా చూస్తూ కన్నె వయసులో కోటి అందాలు దిద్దుకుంటున్న ఆమె సొగసుని కళ్ళతో జుర్రేసుకున్నాడు రవి.

''నేనో... అదేమీ లేదు...''

సహజ సిద్ధమైన సిగ్గు మొగ్గలు ఆమెలో విడుచుకున్నాయి ఉన్నట్టుండి.

ఈ భామ ఇంత బాగుంటుందా అనిపించింది రవికి ఆ సుందర దృశ్యాన్ని చూడగానే.

''ఏమీ లేదు నేనో ప్రశ్న అడుగుతాను... సంశయించకుండా సూటిగా నా కళ్ళల్లోకి చూస్తూ హానెస్ట్‌గా సమాధానం చెప్తావా''

ఫక్కున నవ్వి – ''కొంపదీసి పెద్ద పొడుపు కథేమీ కాదుగా...'' అంది జ్యోతి.

''అంతకంటే క్లిష్టమైందే...'' అన్నాడు రవి గంభీరంగా.

''ఓ.కె... ప్రయత్నిస్తాను...''

''నేనంటే నీకు ఇష్టమేనా...''

''అదేం ప్రశ్న బావవు నీవైతే భామ ఎవరు అన్నట్టు... అసలు ఇష్టపడటం ఇష్టపడకపోవటం అన్న ప్రసక్తి ఏముంది... మనిద్దరం బావా మరదళ్ళం... అందులో కొత్త ఏమీ లేదుగా''

ఎందుకో ఆమె మాటలు ఆమెకే వింతగా వినిపించాయి.

''కానీ నేను అడిగే ఇష్టం ఇంకొక రకమైంది....'' ఎలా చెప్పాలో తోచక కొన్ని క్షణాలు తటపటాయించి ఆఖరికి అడిగాడు రవి.

''బావనే కాదు... నీ బాయ్‌ఫ్రెండ్‌ని కూడా అవ్వగలిగే అవకాశం ఉందంటావా.''

''ఛీ అదేం ప్రశ్న...'' చటుక్కున రెండు చేతుల్లో ముఖం దాచుకుంది జ్యోతి, మొగ్గలెత్తిన సిగ్గు పువ్వులై విరియటంతో.

లేడిలా ఎగిరి గంతులేస్తూ తెగింపుతో కాస్త దురుసుగా వుండే జ్యోతి ఎందుకో ఆ క్షణం ఓ ప్రేమ దేవతలా మారిపోయినట్లనిపించింది రవికి.

దగ్గరకు వచ్చి చొరవగా ఆమె చేతుల్ని ఆమె ముఖం మీద నుండి తొలగించి ఆ చేతుల మీదే చిన్నగా ముద్దు పెడ్తూ – ''చెప్పు జ్యోతీ నన్ను పెళ్ళాడ్తావా'' అని అడిగాడు రవి కోటి ప్రేమానురాగాల్ని కంఠంలో పొరిలిస్తూ.

కళ్ళు దించుకుని నేల చూపులు చూస్తూ – ''మా బావకి ఇంత ధైర్యం, సాహసం ఎక్కడ నుండి వచ్చాయో మరి...'' అంది తెలివిగా.

''అప్పుడే ఏమయ్యింది నా తడాకా ఏమిటో ఇప్పుడు చూపిస్తాను చూడు... నువ్వు 'ఊ' అనాలే కాని..'' అంటూ ఆమె ఉ అనకుండానే సన్నని ఆమె నడుం చుట్టూ చేతులు బిగించి మీదకు లాక్కుని గుండెలకు హత్తుకున్నాడు రవి.

తనువు, మనసు నిలువెల్లా పులకరించాయి జ్యోతికి.

అంతటితో ఆగలేదు బావగారి ఆవేశం. అందమైన ఆ భామిని లేత పెదవుల్ని తన పెదవులతో అందుకుని మనసారా చుంబించాడు.

అంతవరకూ జ్యోతి పెట్టుకుని వింటోన్న పర్సనల్ స్టీరియో కేసెట్ హెడ్ ఫోన్స్‌లోంచి సన్నగా వినిపిస్తోంది ఓ పాట – పైన చూస్తే తళుకుల తార, క్రింద చూస్తే వెన్నెల ధార....

''భామని నేను బావవి నీవు ఇద్దరమొకటవనీ
మోజులు రేపే మల్లెల కాలం నిద్దర కరువవనీ''

ఈ కథాంతం వరకూ అసలు భామకి మాత్రం తెలీదు తన పాటల్ని ఎంతగానో అభిమానించిన వ్యక్తి తన బావేనని?

ఆ నిజం తెలిసిన మరో భామిని ఆ జీవిత రహస్యాన్ని పట్టుంకట్టి పదిలంగా దాచేసుకుంది తన ప్రేమ పంజరంలో శాశ్వతంగా ఎవరికీ చెప్పకుండా!!!

**(అయిపోయింది)**